క్లుప్తంగా

మంత్రి ధర్మానకు కంద్ర కులస్తుల సన్మానం



మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కంద్ర కులస్తులు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర రెవెన్యూ, రిజి స్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కంద్ర కులస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కులస్తులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ జాబితాలోకి మార్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. కార్యక్రమంలో గార మండల కన్వీనర్ పీస శ్రీహరి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, శ్రీకూర్మం, కళింగపట్నం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న చంద్రశేఖరరావు

ఎచ్చెర్ల: వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం శాఖా గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖరరావు అన్నారు. గ్రంథాలయ ఆవరణలో విద్యార్థులతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రంథాలయాలకు వచ్చి నచ్చిన పుస్తకాలను చదువుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ధరావత్తు చెల్లించి పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకోవచ్చునన్నారు. చదవటం మాకిష్టం, చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు బి.సూర్యనారాయణ ఉన్నారు.

112 మందికి నేత్ర పరీక్షలు



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్–6 ఆధ్వర్యంలో సంతసీతారంపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 112 మందికి నేత్ర పరీక్షలు చేసి.. 21 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వైద్య సిబ్బంది అరుణకుమారి, సోమేష్ పాల్గొన్నారు. అనంతరం కళ్ల రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామంలో పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ గుండ స్వాతి పర్యవేక్షించారు.

29న టెక్నోకార్ట్ 2కే23



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని మునసబుపేటలో గురజాడ విద్యాసంస్థల అనుబంధ కళాశాల గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 29న రాష్ట్రస్థాయి టెక్నో కార్ట్ 2కే23 నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పీపీటీ, టెక్ బ్రెయిన్, ఎస్‌క్విజ్‌మీ, టెక్నోకార్ట్, షార్ట్‌ఫిల్మ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9912744743, 7330600304 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిని ఆనుకొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువసేన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, స్థానిక నాయకుడు టి.లక్ష్మణరావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు బొడ్డేపల్లి సీతారామయ్య, సింకు రమణ, ఇల్లాకుల లక్ష్మణరావు, కృష్ణారావు, చక్రధరరావు, నేతల ఆదినారాయణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలోని చదువులవారి కోనేరువద్ద ఉన్న అయ్యప్ప, సంతోషిమాత, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త నాయన సింహాచలం ప్రత్యేక పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిశారు

- సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు
- ఉత్తమ మార్కులు సాధించిన ప్రైవేటు కాలేజీల విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో శ్రీకాకుళం నగరంలోని శ్రీచైతన్య కళాశాలల విద్యార్థులు జోరు కనబర్చారు. జిల్లా టాపర్లతోపాటు టాప్ ర్యాంకులన్నీ శ్రీచైతన్య విద్యార్థులు కైవశం చేసుకున్నారని విద్యాసంస్థల డీన్ కె.మురళీధర్, ఏజీఎం నర్సునాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్ఆర్ కళాశాల ప్రతిభ..

శ్రీకాకుళంలోని సింగుపురంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కళాశాల నుంచి టాప్ మార్కులు సాధించిన జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను సంస్థ ప్రతినిధులు అభినందించారు.

సాయికృష్ణ విజయదుందుభి..

శ్రీకాకుళం నగరంలోని రెల్లవీధిలోని శ్రీ సాయికృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించినట్టు విద్యాసంస్థల ప్రతినిధులు సంతోషం వ్యక్తంచేశారు. కళాశాల నుంచి ఎంపీసీ గ్రూపులో పైల వినీత 982, బైపీసీలో సవర సంధ్య 934 మార్కులు, హెచ్ఈసీలో హరీష్ జయరాజ్ 945 మార్కులు, ఎంఈసీలో జె.లోకేష్ 934 మార్కులు, ప్రథమ ఎంపీసీలో ఢిల్లేశ్వరి 434 మార్కులతో టాపర్లుగా రాణించారని పేర్కొన్నారు.

చక్రధర్ అకాడమీ రాణింపు..

శ్రీకాకుళం నగరంలోని ఆదివారంపేట సమీపంలో ఉన్న చక్రధర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలతో రాణించారని చైర్మన్ యాళ్ల చక్రధరరావు తెలిపారు. ఎంపీసీలో 460, 458 వంటి టాప్ మార్కులతో విద్యార్థులంతా ఉత్తీర్ణలయ్యారని ఆనందం వ్యక్తంచేశారు.



ఎస్ఆర్ జూనియర్ కళాశాల టాపర్లతో కళాశాల ప్రతినిధులు

- శ్రీకాకుళం నగరంలో నివాసం ఉంటున్న గురుగుబెల్లి అరవింద్ ఎంపీసీలో 975 మార్కులతో రాణించాడు. తండ్రి డాక్టర్ జి.రాజు కోటబొమ్మాళి సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తుండగా, తల్లి విజయలక్ష్మి హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.
- **జి.సిగడాం:** ఇంటర్ ఫలితాల్లో జి.సిగడాం విద్యార్థులు సత్తాచాటారు. స్థానిక కేజీబీవీలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.లిఖిత 427, పి.పూజిత 417, వై.సాయిప్రసన్న 409, రెండో సంవత్సరంలో ఎస్.భవాని 962, ఎస్.సత్యవతి 952, కె.లావణ్య 917 మార్కులు సాధించారు. మోడల్ పాఠశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో ధర్మాన మేఘన 450, బైపీసీలో హెచ్‌వీ రమణి 411, ఎంఈసీలో ఎల్.తనుజా 410, సీఈసీలో ఎ.వసంత 417, రెండో సంవత్సరం బైపీసీలో భూపతి ధనుశ్రీ 967, ఎంపీసీలో సీహెచ్ వెంకటేష్ 963, ఎంఈసీలో కె.యమునాప్రసాద్ 888, సీఈసీలో బి.వెంకటలక్ష్మి మార్కులు సాధించారు.



వినీత (982) జి.అరవింద్ (975) ధనుశ్రీ వెంకటలక్ష్మి భవాని సత్యవతి బి.గుణవర్ధన్(974) చాందినీ సౌమ్య(972)
కె.సుజాత(460) హేమలత(458) యమున(974) యోగేశ్వరి(965) జి.స్వాతి(969) మోహినికుమారి(968) జి.రాజేశ్వరీ (951) శ్రావణి(443)

- **లావేరు:** ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో మురపాక గ్రామంలోని పీబీనగర్ కాలనీలో ఉన్న కేజీబీవీ విద్యార్థినులు మంచి ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ బి.సుధ అన్నారు. బుధవారం రాత్రి అమె విలేకర్లతో మాట్లాడారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలను 31 మంది రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. వెయ్యి మార్కులకుగాను.. ఎంపీసీ గ్రూపులో జి.స్వాతి 969, జి.మోహినికుమారి 968, జి.రాజేశ్వరీ 951, టి.హైమావతి 949, కె.లక్ష్మి 932 మార్కులు సాధించినట్టు చెప్పారు. అలాగే మొదటి సంవత్సరం పరీక్షలకు 38 మంది హాజరవ్వగా.. 29 మంది పాసైనట్టు పేర్కొన్నారు. కొన్ని శ్రావణి 443 మార్కులు సాధించి కేజీబీవీలో ప్రథమంగా నిలిచినట్టు పేర్కొన్నారు.
- **రణస్థలం:** స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.గుణవర్ధన్ 974, బైపీసీలో ఆర్ చాందిని సౌమ్య 972 మార్కులు సాధించి మండల ప్రథమంగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.సుజాత 460 మార్కులు సాధించి మండల ప్రథమంగా నిలిచింది. సెకెండియర్ సీఈసీలో ఎల్.పావని 787, ఎంఈసీలో కె.ప్రియాంక 929, ఫస్టియర్ సీఈసీలో జి.అశోక్‌కు 427 మార్కులు వచ్చాయి. పీపీఆర్ కౌముది జూనియర్ కళాశాల విద్యార్థి వావిలపల్లి జగదీష్‌కు ఎంపీసీలో 972, బైపీసీలో వండాన గాయత్రి 964, శాంతినికేతన్ జూనియర్ కళాశాలకు చెందిన పిన్నింటి ప్రసాద్ ఎంపీసీలో 972, ఫస్టియర్‌లో దున్న భవాని ఎంపీసీలో 458 మార్కులు సాధించారు.
- **శ్రీకాకుళం రూరల్:** సింగుపురం కేజీబీవీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 23 మందికి గాను 15 మంది ఉత్తీర్ణులయ్యారు. బెవర హేమలతకు 458 మార్కులు వచ్చాయి. సెకెండియర్ ఎంపీసీలో 30 మందికి గాను 24 మంది ఉత్తీర్ణత సాధించారు. రుప్ప యమునకు 974 మార్కులు వచ్చాయి.
- పెదపాడులోని అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో సెకెండియర్‌లో 71 మందికి గాను 54 మంది పాసయ్యారు. ఫస్టియర్‌లో 58 మందికి గాను 32 మంది ఉత్తీర్ణత సాధించారు. వి.యోగేశ్వరి 965 మార్కులు సాధించింది.

నియామక పత్రాల అందజేత



నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం అవుతున్నాయని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎచ్చెర్ల మండలం ఎస్ఎస్ఆర్‌పురం పంచాయతీలోని చినరావుపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రం సహాయకురాలు కూన రాజ్యలక్ష్మి, అదే మండలం బలిజిపేట కేంద్రం సహాయకురాలు గట్టు సూరీడమ్మలకు కార్యకర్తలుగా పదోన్నతి కల్పిస్తూ నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పారదర్శకంగా పని చేసి అర్హులందరికీ పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్‌పురం పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు దుంప చిన్నారెడ్డి, తిరుమరెడ్డి సత్యనారాయణ, మొదలవలస వెంకటరమణ, దుంప వెంకటరమణ, మజ్జి నారాయణరావు పాల్గొన్నారు.

శ్యాంపిస్టన్స్ కార్మికుల ఔదార్యం

రణస్థలం: వరిశాం వద్ద గల శ్యాంపిస్టన్స్ ప్లాంట్ – 2 పరిశ్రమలో పని చేస్తున్న సరగడపేట గ్రామానికి చెందిన కార్మికుడు సింగవరపు రమేష్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. కార్మికులంతా తోటి కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చారు. తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఇలా వచ్చిన 4,67,400 రూపాయలను శ్యాంక్రగ్ పిస్టన్స్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో మృతిని భార్య ఎస్.శారదకు బుధవారం పరిశ్రమ వద్ద అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎం.అప్పలనర్సయ్య, నాయకులు కె.భోగేష్, కె.భీమేశ్వరరావు ఉన్నారు.



శారదకు సాయాన్ని అందజేస్తున్న సంఘ నాయకులు

జోరుగా స్వామిత్వ సర్వే

లావేరు: పెదలింగాలవలస పంచాయతీలో స్వామిత్వ న్యూ అప్రోచ్ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే ప్రక్రియ జోరుగా జరుగుతుంది. పంచాయతీ కార్యదర్శి ఎం.రమణ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ భరత్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ బుధవారం వెళ్లి సర్వే చేపట్టారు. ఉన్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, జిరాయితీ భూములు, పోరంబోకు భూముల్లో ఉన్నాయా అనే వివరాలను సర్వేలో సేకరించారు.



సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలి



సీడీపీఓకు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: అంగన్‌వాడీ వర్కర్‌లకు గ్రాట్యుటీ అమలు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ శోభారాణికి యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల క్రమబద్ధీకరణ, కనీస వేతనాలు, సామాజిక భద్రత, పెన్షన్‌పై భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధి కె.నాగమణి, అంగన్‌వాడీ యూనియన్ ప్రతినిధులు జి.బేబీరాణి, కె.కళ్యాణి, టి.రాజేశ్వరి, ఆదిలక్ష్మి, కె.ప్రమీలాదేవి, డి.సరస్వతీదేవి, జ్యోతి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 351 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. డిగ్రీ 6వ సెమిస్టర్ చదువుతుండగానే 351 మంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికై వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో కొలువులు సాధించడం గర్వకారణంగా ఉందని కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి అన్నారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్ పాల్గొన్నారు.

పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

లావేరు: పశువుల పెంపకంలో పాడిరైతులు సరైన జాగ్రత్తలు పాటించాలని లావేరు పశువైద్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బి.గాయత్రి అన్నారు. గోవిందపురం గ్రామంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పాడి పశువులు పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, పశువులకు సోకే వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గోవిందపురం పంచాయతీ సర్పంచ్ పిల్లా రాము, వెటర్నరీ అసిస్టెంట్ జి.గోపాల్ పాల్గొన్నారు.



పాడిరైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తోటపాలెంలో 'మా నమ్మకం నువ్వే జగన్'



పథకాలు వివరిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి యజమానుల అనుమతితో స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో శగిడి కార్పొరేషన్ డైరెక్టర్ క్లోపల్లి తిరుపతిరావు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళలకు తమ హక్కుల పట్ల అవగాహన అవసరమని ఆర్డ్సు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బెండి శంకరరావు అన్నారు. అరిణాంఅక్కి వలస గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం యూనిట్–2 ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం కొనసాగుతుంది. ఇందులో భాగంగా మహిళా హక్కుల పరిరక్షణ అనే అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల రక్షణకు పోక్సో, గృహహింస, వరకట్న నిషేధం, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నియంత్రణ వంటి అనేక చట్టాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పీవో డాక్టర్ డి.తాతారావు, సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి పప్పల విజయ పాల్గొన్నారు.

యతిరాజులుకు అవార్డుపై హర్షం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాకు చెందిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి, పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల దేవస్థానం అనువంశిక ధర్మకర్త జస్టిస్ గురుగుబెల్లి యతిరాజులకు ప్రతిష్టాత్మకమైన డాక్టర్ నీలం సంజీవరెడ్డి న్యాయ శిరోమణి అవార్డు–2023 రావడం పట్ల జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాము కార్యవర్గ సభ్యులు, బీసీ న్యాయవాదులు సంఘం ప్రతినిధులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, కూన అన్నం నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ తగదు

జి.సిగడాం: శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం జిల్లాలో ఇటీవల పర్యటించిన విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాశ్ పలువురు ఉపాధ్యాయులు, అధికారులను సస్పెండ్ చేయడం తగదని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ అన్నారు. సస్పెన్షన్లను నిరసిస్తూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సస్పెన్షలను ఎత్తివేయాలని కోరుతూ తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావుకు వినతపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహమూర్తి, కాయల రమేష్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై దృష్టి పెట్టండి

జి.సిగడాం: శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శాంతిభద్రలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలను గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఎస్ఐ సామంతుల రామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎస్సై రామకృష్ణ, డీటీ ఎస్.నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్వోలు భూపతి నర్సింగరావు, శిరిగిడి వినోద్‌కుమార్ ఉన్నారు.

ఇంటింటా సంతోషం



మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఇంటింటా సంతోషం కనిపిస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి.. చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో కాలువలు, రహదారి నిర్మాణం, ఇంటింటికీ మంచినీటి సదుపాయం కల్పించినట్టు చెప్పారు. గత ప్రభుత్వ పాలనకు.. ప్రస్తుతం పాలనకు తేడాను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయిపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పలనర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, రెడ్డి విశ్వేశ్వరరావు, పిల్ల ఆనందరావుప్రాత్రుడు, కరిమజ్జి భాస్కరరావు, గొర్లె తిరుపతినాయుడు, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మంనాయుడు, గ్రామ నాయకులు మహంతి గురునాయుడు, పసుపురెడ్డి సురేష్, మహంతి అప్పలనాయుడు, జోగి నాయుడు, కెల్ల కోటేశ్వరరావు, గొర్లె కోటి, మహంతి సురేష్, వివిధ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా 'ఉపాధి' పనులు

జి.సిగడాం: ఉపాధి హామీ పథకం పనులు పకడ్బందీగా జరుగుతున్నాయని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. సంతవురిటి, పాలఖండ్యాం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పంటలకు సాగునీటి ఇబ్బందుల్లేకుండా తోటపల్లి, మడ్డువలస ప్రధాన, పిల్ల కాలువల్లో పూడికతీత పనులను చేయిస్తున్నామన్నారు. జి.సిగడాం మండలంలో 3,500 మంది వేతనదారులతో సుమారు 80 కిలోమీటర్ల పనులు చేయించామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, సర్పంచ్ ధారబోయిన రెయియ్య , నాయకులు ధారబోయిన ధర్మారావు, డకర కృష్ణ, ఏపీవో చోళ్ల సత్యనారాయణ, ఈసీ పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు.



వేతనదారులతో మాట్లాడుతున్న చిట్టిరాజు

సమతామూర్తి భగవద్రామానుజులు



వక్తను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: భగవద్రామానుజులు సమతామూర్తి అని శ్రీకూర్మం ఆలయ స్థానాచార్యులు భాష్యంపద్మనాభాచార్యులు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో భగవద్రామానుజుల విశిష్టాద్వైతంపై బుధవారం ప్రసంగించారు. శంకరాచార్యుల అద్వైత సిద్ధాంతానికి ప్రతిగా విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని చెప్పారు. పంచములను మొదటిసారిగా ఆలయ ప్రవేశాన్ని చేయించిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో రామాలయ అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు, సభ్యులు మణికొండ రామారావు, వెంకటరావు, చెట్టు నాగేశ్వరరావు, పతంజలి శాస్త్రి, నిర్మల, చేబోలు కామరాజు, మణి, ఎస్ఎస్ఎస్ ప్రసాద్, రంగడు ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కు అందజేత

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో స్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన కె.అరుణ కుటుంబసభ్యులకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎస్పీ జి.ఆర్.రాధిక భరోసా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన అడిషనల్ కార్పస్ ఫండ్ రూ. లక్ష నగదు చెక్కును ఆమె కుమారుడు కె.తరుణ్‌కుమార్‌కు అందజేశారు. మిగిలిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.శివరామరాజు పాల్గొన్నారు.



నగదు చెక్కును అందజేస్తున్న ఎస్పీ రాధిక

ఆర్ట్స్ కళాశాలకు ప్రిన్సిపాల్‌ను నియమించాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు, విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జిల్లాకే తలమానికంగా నిలిచిన శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలకు 106 రోజులుగా ప్రిన్సిపాల్ లేకపోవడం బాధాకరమని, వెంటనే ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయచంద్ర డిమాండ్ చేశారు. విధుల్లో చేరని ప్రిన్సిపాల్ డాక్టర్ పెంకి సురేఖను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ మేరకు కళాశాల ముఖద్వారం వద్ద విద్యార్థులతో కలిసి బుధవారం ధర్నా, బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వుప్పాడ రేష్మ, రాజేష్, వెంకటేష్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.